తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం

07 సెప్టెంబర్ 2025

పేజీలు : 8

Follow :



# కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు

- పెట్టుబడిదారి సమాజానికి చివరిరోజులు
- మోదీ అంతటి వ్యతిరేకే ఎర్రజెండాకు దండాలు
- ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోతున్న అమెరికా
- ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్‌కు నివాళులు
- సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



**ఖమ్మం, (జనంసాక్షి):**
ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటం దురదృష్టకరమన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. మనమంతా కలిసి అమెరికాను ఎదుర్కోవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రధాని పుతిన్‌తో కలిసి ఫ్రంట్ ఏర్పాటుకు సిద్ధపడటమే కమ్యూనిస్టు ఉద్యమానికి మంచిరోజులు వచ్చాయనేందుకు నిదర్శనమన్నారు. జాతీయోద్యమం గురించి రమేష్ గొప్పగా పాఠం చెప్పేవాడని, జాతీయోద్యమం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని వివరించాడని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోపిడీ చేస్తుంటే మిగతా 2లో

వినాయక మండపాల్లో వెల్లి విరిసిన

# మతసామరస్యం

**పలు చోట్ల గణేష్ మండపాలలో లడ్డు వేలం పాటను దక్కించుకున్న ముస్లిం వ్యాపారి**

**కామేపల్లి,సెప్టెంబర్ 6(జనంసాక్షి):** మండలంలోని గ్రామాల్లో హిందూ సాంప్రదాయ పండుగలు వస్తే ముస్లింలు- ముస్లిం పండుగలు వస్తే హిందువులు ఐకమత్యంగా జరుపుకుంటారని చెప్ప డానికి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిదర్శనంగా నిలిచాయి. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీలో పలుచోట్ల వినాయక చవితి మిగతా 2లో



## ఉత్తమ ఎంఈఓ గా మాతృనాయక్ ఎంపిక



గురుపూజోత్సవం సందర్భంగా దేవరకొండ మండల విద్యాధికారి మాతృ నాయక్ కు ఉత్తమ ఎంఈఓ అవార్డు వరించింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ దశాబ్దకాలంగా మండల విద్యాధికారి బాధ్యతలు కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఉత్తమ మండల విద్యాధికారిగా ఎంపిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు బాధ్యతను మరింత పెంచాయని, ఈ పురస్కారం రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం,మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

**జనంసాక్షి ,దేవరకొండ**

## దండ భాస్కర్ మృతదేహానికి నివాళులర్పించిన విలేఖరులు



**వేములపల్లి సెప్టెంబర్ 6(జనంసాక్షి):**
మిర్యాలగూడ టీవీ 5 రిపోర్టర్ దండ భాస్కర్ శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో వార్తలను కూర్పు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుగురై ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందడం జరిగింది. శనివారం మృతుని స్వగృహం లో వేములపల్లి మండల విలేఖరులు దండభాస్కర్ మృతదేహానికిపూలమాలలువేసినివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులనుపరామర్శించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండలం విలేఖరులు నాగవల్లి హరీష్, పేరేల్లి శేఖర్, బొంగర్ల సైదులు-సమాధానం, దైద . వెంకటేశ్వర్లు- డివిటి, పుట్టల నాగయ్య,కిరణ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

**దండ భాస్కర్ మృతి తీరని లోటు: షేక్. మౌలాలి**

స్నేహశీలి మృదు స్వభావం కలిగిఅందరితో ఆప్యాయంగా మెలిగే టీవీ5 మిర్యాలగూడ డివిజన్ రిపోర్టర్ దండ భాస్కర్ అకస్మిక మరణం తీరని లోటని సీనియర్ జర్నలిస్ట్ షేక్ మౌలాలి అన్నారు దండ భాస్కర్ మృతి పట్ల.సంతాపం వ్యక్తం చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మందిజర్నలిస్టులను ప్రోత్సహించి వృత్తి పట్ల అంకిత భావాన్ని పెంపొందించి నైపుణ్యం పట్ల అవగాహన కల్పించి అందరి పురోగతిని ఆకాంక్షించే మంచి మనసున్న మిత్రుడు దండ భాస్కర్ ఆకస్మిక మరణం బాధాకరం అని ఆయన మృతి కుటుంబం తో పాటు జర్నలిస్ట్ లకు తీరని లోటు అన్నారు. కుటుంబానికి భాస్కర్ లేని లోటు తీరనిదని భగవంతుడు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చి కుటుంబ సభ్యులకి మనోధైర్యం కల్పించాలని భగవంతుని కోరుకున్నట్టు తెలిపారు.

## హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**దేవరకొండ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**
దేవరకొండ రెవెన్యూ డివిజన్ స్థాయి వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్, టీజేఏసీ చైర్మన్ నాగిళ్ళ మురళి, కార్యదర్శి జె .శేఖర్ రెడ్డి,హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రణ దేవ్, దేవరకొండ యూనిట్ అధ్యక్షురాలు రుణ దేవి, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కే మనోజ్ ప్రదీప్ , నల్గొండ టౌన్ అధ్యక్షులు ఏ. లక్ష్మయ్య , చండూర్ యూనిట్ అధ్యక్షులు లింగన్న పాల్గొని హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రెవెన్యూ డివిజన్ నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా శేఖర్ రెడ్డి, కార్యదర్శిగా హనుమంత్, వైస్ ప్రెసిడెంట్ గా బి. శోభన్, జాయింట్ సెక్రటరీగా బి. దిలీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా లోకేష్ మరియు మహిళా కార్యదర్శి గా లత మంగేష్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగస్తులందరూ విద్యార్థులను కాపాడుకుంటూ వారిని అన్ని విషయాలలో అందుబాటులో ఉండాలని, వారికి రావాల్సిన పెండింగ్ బిల్స్ ను కూడా త్వరితగతిన క్లియర్ చేపిస్తామని వారికి నిరంతరం అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికోబడిన కార్యవర్గానికి శుభాకాంశాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమ్య సుధా, రమ్య శ్రీ , సోమేశ్వరి, సునీత, కమలా, విజయలక్ష్మి, రామకృష్ణ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్లో శనివారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను, నాలుగు దశాబ్దాలు పైబడి పాఠశాల నిర్వహణలో ఎంతో అనుభవంతో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దిన పాఠశాల వ్యవస్థాపకుడు మల్లికార్జున్ కు పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు



200 ఏళ్ల పాటు భారతీయులు పోరాడారని, ఆ పోరాటాన్ని తన గొంతుతో శ్రావ్యంగా వినిపించేవాడు రమేశన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడి, ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోయే స్థితి వచ్చిందన్నారు. ఇదీ కమ్యూనిస్టులు చెప్పేమాట కాదు...ప్రపంచ పెట్టుబడిదారులు కూడా అంగీకరిస్తున్న విషయమన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరఫున హృదయపూర్వక నివాళులర్పించారు.

**నర్రా రమేశ్‌లో గొప్ప కమ్యూనిస్టు లక్షణాలు**

నర్రా రమేశ్ మరణం చాలా బాధాకరమన్నారు, అతని శక్తిసామర్థ్యాలు ప్రత్యేకమైనవని తమ్మినేని తెలిపారు. మాట్లాడటం, ప్రజల్లోకెళ్లటం...సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం, స్నేహబంధాలు ఏర్పరుచుకోవటం రమేశ్‌కున్న గొప్ప లక్షణాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రమేశ్‌కున్న సామర్థ్యాలను బట్టి చూస్తే జిల్లా నాయకుల్లో ఏ ఒక్కరికన్నా తక్కువ కాదన్నారు. నిర్మాణ సామర్థ్యం, దక్షత, సైద్ధాంతిక స్పష్టత ఉన్న కామ్రేడన్నారు. ఆస్థాయి ఆలోచనలు కలిగిన వారు కూడా కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఇతర కష్టాలు, ఆరోగ్య పరిస్థితుల వల్లనో పరిమితులు పెట్టుకుంటారు. కానీ ఇవేవీ కారణాలు కాకుండానే రమేశ్ తనకు తానే పరిమితి విధించుకున్నారని, ఆ సామర్థ్యాలను పార్టీకి వినియోగించకుండా దూరమయ్యారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ముఖ్యమైన రెండు లక్షణాలను గమనిస్తున్నామని, కొద్దిమంది పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాన్ని అర్థం చేసుకొని నమ్మి, తుదికంటా పార్టీకి కట్టుబడి పనిచేస్తారని, సిద్ధాంతం పట్ల విశ్వాసం కలిగి ఉంటారన్నారు. కానీ వారిలో ఎక్కువమందికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటం కష్టమనీ, అదీ వాళ్లలోపమని కాదు, వాళ్లు పెరిగిన తీరు, ప్రజలతో కలిసిపోయే టాలెంట్, ప్రజల నాడిని అర్థం చేసుకొనే స్వభావంలో పరిమితులు ఉండొచ్చున్నారు. పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిజాన్ని అర్థం చేసుకోవటం వేరు...దానికి అతీతంగా ఇవ్వాళ ఉన్న సమాజం అవసరాలను అర్థం చేసుకొని ప్రజలతో కలిసిపోవటం వేరన్నారు.

ఇవి రెండూ మిక్స్‌కానప్పుడు ప్రజానాయకులు కాలేరని, పార్టీ నాయకులు మాత్రమే కాగలుగుతారన్నారు. ప్రజల్లో రాణింపు తెచ్చుకోవటంలో వీరిలో పరిమితులు ఉంటాయన్నారు. రెండో రకం చాలా పాపులర్‌గా ఉంటారు...ప్రజలను సూదంటురాయిలా ఆకర్షిస్తారు...కానీ సిద్ధాంతాలు శూన్యంగా ఉంటాయన్నారు. ఇలాంటి వాళ్లు చాలా స్పీడ్‌గా పెరుగుతారు...కానీ ఎన్నాళ్లు ఉంటారో...ఎప్పుడు బయటకు పోతారో తెలియదన్నారు. ఆ రకమైన అనుభవాలు కూడా చాలా ఉన్నాయని, ఇవి రెండు లక్షణాలు కూడా ఒకే మనిషిలో ఉండటమనేది చాలా అరుదన్నారు. ఈ రెండు లక్షణాలు ఉన్న ఆదర్శకమ్యూనిస్టు కామ్రేడ్ నర్రా రమేశ్ అని వివరించారు. వ్యక్తిత్వ విషయాల్లో ఒకటి, అర లోపాలు చూపి దానిని బట్టి అంచనా వేయటమనేది కరెక్ట్ కాదన్నారు. మనిషి జీవితంలో అనేక కోణాలు ఉంటాయని, కానీ ప్రజలకు సంబంధించి ఏ ఆశయం కోసమైతే అంకితమయ్యామో దానిని పాటించటం..ముందుకు తీసుకుపోవటంలో రమేశ్ నిర్వహించిన పాత్ర అనేకమందన్నారు. 58 ఏళ్ల వయసులో సుమారు 40–45 ఏళ్లపాటు అదే ఆశయానికి కట్టుబడి ఉండటం, వేరే స్వార్థం లేకుండా ఉండటం... అనారోగ్యంలోనూ పార్టీ గురించి ఆలోచించటం నర్రా రమేశ్‌లో ఉన్న ఉత్తమ కమ్యూనిస్టు లక్షణమని తెలిపారు. కుటుంబం ఇబ్బందులు పాలైనా పార్టీ ఇబ్బందుల పాలు కాకూడదు అనే ఆలోచన చేసిన వారే గొప్ప కమ్యూనిస్టన్నారు. దురదృష్టవశాత్తు ఆయన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించే ఆలోచన తను చేయలేకపోయాడన్నారు. ఆయన ఆలోచనను తీర్చిదిద్ది, లోపాలను అధిగమించే విషయంలో మేము కూడా సరైన కృషి చేయలేదేమో..! అనిపిస్తోందని తమ్మినేని ఆవేదన చెందారు. రమేశ్ నుంచి పట్టుదలను అంకితభావాన్ని మనం నేర్చుకోవాల్సి ఉందన్నారు. కష్టసమయంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో నర్రా రమేశ్ కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. పార్టీ అవసరాలు ఎక్కడున్నాయంటే అక్కడికెళ్లి పనిచేశాడని గుర్తు చేశారు. చిన్న వయస్సులోనే వామపక్ష భావాల వైపు వచ్చిన నర్రా రమేశ్ ఖమ్మం నగర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పేదల ఇండ్ల స్థలాలు, మంచినీటి సమస్యపై కౌన్సిలర్‌గా గళమెత్తారన్నారు.

**ర్యాలీగా నర్రా రమేశ్ అంతిమయాత్ర**

నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బుర్హాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంతాప సభలో ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి, ఎం ఏ జబ్బార్, జె వెంకన్న బాబు, పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భరత్ నగర్ లో భక్తిశ్రద్ధలతో
# గణేష్ నిమజ్జనం

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని భరత్ నగర్ లో గణేష్ శోభాయాత్ర, నిమజ్జన ఉత్సవాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటం, యువతీ యువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. భరత్ నగర్ లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు శనివారం భక్తులు నిమజ్జనం చేశారు. ముందుగా పూజలు నిర్వహించి వాహనంలో వినాయకుడిని ఊరేగింపుగా తరలించారు. పట్టణ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు కోలాట ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనల నడుమ భక్తిశ్రద్ధలతో నిమజ్జనంలో పాల్గొన్నారు. గణేష్ శోభాయాత్ర నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ ప్రజానీకం, పట్టణ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చైన్ దొంగల ముఠా అరెస్ట్

**3 తులాల బంగారు గొలుసు, ఒక బైకు, రెండు ఫోన్లు స్వాధీనం**

**హాలియా,సెప్టెంబర్ 6 జనంసాక్షి :** చైన్ దొంగల ముఠాను అరెస్టు చేసిన సంఘటన హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో నీ వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 27వ తేదీ సాయంత్రం సమయంలో అనుముల మండలం శ్రీనాథపురం స్టేజి వద్ద నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోని 3 తులాల బంగారు పుస్తెలతాడును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చి బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ సంఘటనలో దర్యాప్తు క్రమంలో శనివారం హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సాయి ప్రశాంత ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామ శివారు లోని బాలాజీ రైస్ మిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో నిందితులైన పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన కల్లూరి బ్రహ్మారెడ్డి, మూల మాధవరెడ్డిల వద్ద నుండి దొరికిన మూడు తులాల బంగారు పుస్తెలతాడు, ఒక పల్సర్ బైక్, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకొని నిడమనూరు కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసు చేదించడంలో హాలియా సీఐ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో హాలియా ఎస్సై సాయి ప్రశాంత్, నిడమనూరు ఎస్సై సురేష్ లను అదేవిధంగా సిబ్బంది సురేష్, హరి ప్రసాద్, వెంకటేశ్వర్లు, రమేష్ గౌడ్, ఆఫీజ్, శివరాజు, రైటర్ కృష్ణ, మునిలను ఈ సందర్భంగా తక్కువ సమయంలో కేసును చేదించినందుకు అభినందించారు.

## చిన్నారి ప్రీతంరాజ్ ను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**వేములపల్లి సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికిచెందిన బోయ రవి-మమత దంపతుల కుమారుడు ప్రీతం రాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలను స్థానిక ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్ రావు హాజరై చిన్నారి ప్రీతం రాజ్ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక భారత రాష్ట్రసమితినాయకులుమజ్జిగపుసుధాకర్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, పందిరి శ్రీనివాస్, గౌరు శ్రీనివాస్,కాట్రగడ్డ రాజగోపాల్ రావు,బోయ సైదులు, పెద్దపంగసైదులు, సైదిరెడ్డి, కట్టావెంకటయ్య, వీరమల్లు,చెంచు, చిన్న రామబాబు, పందిరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.





## వినాయక మండపాల్లో
## వెల్లి విరిసిన మతసామరస్యం

ఉత్సవాలను ఘనంగా తొమ్మిది రోజులు పాటు నిర్వహించారు.శనివారం జరిగిన లడ్డు వేలం పాటలో మూడుచోట్ల లడ్డులను అత్యధికంగా వేలం పాట పాడి లడ్డూలను దక్కించుకున్నది ఇదే గ్రామానికి చెందిన ముస్లి వ్యాపారి షేక్ రబ్బాని పాషా... వివరాలు ఇలా ఉన్నాయి. కొమినేపల్లి గ్రామపంచాయతీ లోని డిబి సెంటర్, మదిరాజ్ బజార్, మీసేవ సెంటర్లలో వినాయక మండపంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శనివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలలో మూడుచోట్ల ముస్లిం వ్యాపారి షేక్ రబ్బన్ పాషా అత్యధిక ధరకు వేలంపాడి లడ్డూలను దక్కించుకున్నారు. మీసేవ సెంటర్ కి చెందిన వినాయక మండపం లోని వినాయకుడి చేతులోని లడ్డూను పదివేల రూపాయలకు అందరికంటే అధికంగా పాట పాడి దక్కించుకున్నారు. అదేవిధంగా డిబి సెంటర్, మదిరాజ్ బజార్ లడ్డుల వేలం పాటను ఆయన అత్యధిక ధరకు పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రబ్బానీ పాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక మండపాల్లో జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొంటానని ప్రతి వినాయక విగ్రహ ఏర్పాటుకు తన వంతు ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు. తనకు ఇలా చేయడం అలవాటుగా మారిందని చెప్పారు. గ్రామాల్లో కులమతాలకతీతంగా అందరూ కలిసి మెలసి పండగలు,శుభకార్యాలు జరుపుకోవాలని సూచించారు. ముస్లిం సోదరుడు కోళ్ల ఫారం వ్యాపారి పాష కు గణేష్ ఉత్సవ కమిటీ గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# కోలాహలంగా గణేష్ నిమజ్జనం







**కల్లూరు సెప్టెంబర్ 06 (జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ కాలనీ సమీపాన హనుమాన్ యూత్,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొల్లం రామారావు గౌడ్, నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినాయి. తొమ్మిది రోజులపాటు విఘ్నేశ్వరునికి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల నడుమ సాంప్రదాయ బద్దంగా భక్తులు, మహిళలు, యువకులు, ప్రజలు ఆధ్యాత్మిక భక్తి భావంతో అధిక సంఖ్యలో పాల్గొని విశేషమైన పూజలు నిర్వహించారు. నవరాత్రుల సందర్భం గా విగ్నేశ్వరుని చేతిలో విశేష పూజలందుకున్న స్వామివారి లడ్డును వేలంపాటలో బొల్లం లక్ష్మీ రామారావు దంపతులుదక్కించుకున్నారు. తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన నవరాత్రి ఉత్సవాలు గురువారం ముగిసిన నేపథ్యంలో శోభాయాత్ర కోసం విగ్నేశ్వరుని ప్రత్యేకంగా ట్రాక్టర్ ట్రాలీపై ఏర్పాటుచేసి డిజైనింగ్ డెకరేషన్ క్లాత్ లు, కలర్ఫుల్ లైటింగ్ లు పూలమాలలతో సుందరంగా అలంకరణ చేశారు. మహిళా భక్తుల కోలాట నృత్యాలు, యువత తీన్మార్ డాన్స్ లతో, రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా కల్లూరు పట్టణంలోని పురవీధులలో శోభాయాత్ర నిర్వహించి అనంతరం కల్లూరు సమీపాన గల నాగుల చెరువులో కోలాహలంగా ఉత్సవ మూర్తి గణపతిని నిమజ్జనం చేశారు. గణేష్ శోభాయాత్ర ,నిమజ్జన కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు హాజరై విఘ్నేశ్వరుని దర్శించుకుని హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మహిళా భక్తులు, యువకులతో కలసి శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎల్లంకి ఎస్టేట్ హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు బొల్లం రామారావుగౌడ్, బజ్జూరి గోపాలకృష్ణ, నోముల రామకృష్ణ మాధవి దంపతులు పానుగంటి కృష్ణయ్య, మిద్దె నాగరాజు లక్ష్మి దంపతులు,, బొల్లం మల్లికార్జున్ పూజ దంపతులు. పొనగళ్ళ సత్యనారాయణ, ఉష దంపతులు, బెల్లంకొండ శ్రీకాంత్ నాగమణి దంపతులు,బొల్లం అవినాష్ పూర్ణిమ దంపతులు బొల్లం లక్ష్మణరావు ధనలక్ష్మి దంపతులు, నోముల రాటా లు, అమ్మిక శివ, మిద్దె పుల్లారావు, రేసు శేఖర్, కళావతి దంపతులు, బొడ్డు నవీన్ శ్రీలత దంపతులు , మిద్దె శివయ్య లక్ష్మీ దంపతులు, ,ఆమ్మిక కృష్ణ రాధా దంపతులు, బొల్లం లక్ష్మి,, బొల్లం కౌసల్య,పానుగంటి రమాదేవి, పానుగంటి నవ్య, పవన్ కుమార్, బజ్జూరి కుమారి, గాలిబు విజయలక్ష్మి, బొడ్డు తిరుపతమ్మ,మిద్దె లక్ష్మి, మిద్దె సుజాత, బజ్జూరి పద్మావతి, బొల్లం యోగిని, కుషిత, బొల్లం శంకర్, రాధా దంపతులు బండి సాయి, బొల్లం నాగేంద్ర కుమార్ గౌడ్,తేరాల మారుతి, ఎస్కే సన్నీ, ఎస్ కే జానీ, నాగుల్ మీరా ,రేసు శ్రీరామ్ , మిద్దె పవన్ ,బొడ్డు నరసింహ, శీలం మంగమ్మ, శీలం కృష్ణ, అంబిక వెంకటేశ్వర్లు, బలగాని రాజేంద్ర, నన్నే బోయిన వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## జవ్వాజి లక్ష్మీనారాయణ ఆశయాలను కొనసాగిద్దాం

**గుండాల, సెప్టెంబర్ 6(జనం సాక్షి)**

గుండాల మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో జవ్వాజి లక్ష్మీనారాయణ వర్ధంతి నిర్వహించగా ఈ సభ తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు వజ్రా ఎర్రయ్య అధ్యక్షత వహించగా వక్తలుగా తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ జవ్వాజి లక్ష్మీనారాయణ పీడిత ప్రజల పక్షపాతి నిరంతర ఉద్యమనేత పేద ప్రజల హక్కుల కోసం బందుకు పట్టి పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్డ్ ఆరవ షెడ్యూల్డ్ లోని ఆదివాసి హక్కుల కొరకు తుడుం దెబ్బ స్థాపించిన వ్యక్తులలో లక్ష్మీనారాయణ ఒకరు. ఆదివాసి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి. ఆదివాసి ప్రజల రక్షణ చట్టాలైన భూపతిలాయింపు నిషేధిత చట్టం వన్ బై 70 యాక్ట్ అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2026 మొదలగు చట్టాల అమలు కొరకు నిరంతరం ఉద్యమం చేసినారని గుర్తు చేశారు. ఆదివాసి విద్యార్థి ఉద్యమానికి పునాది వేసి విద్యార్థులను ఉద్యమంలో భాగస్వామ్యం కలిగించిన ఘనత ఉందన్నారు. పాయం సత్యనారాయణ ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ జవ్వాజీ లక్ష్మీనారాయణ నిరంతర ఉద్యమ కార్యచరణ కలిగినటువంటి వ్యక్తి ఆదివాసీలు భారీ ప్రాజెక్టుల ద్వారా నిర్వాసితులు కాకుండా భారీ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పోరాటం చేసినారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల శ్రావణ్ కుమార్, కొడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, గుంపిటి వెంకటేశ్వర్లు, పుణెం శ్రీను, సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవునూరి మధు, మాజీ ఎంపీపీ గుండాల ముత్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో

### నానో తో తక్కువ ఖర్చు అధిక ఫలసాయం

**కారేపల్లి, సెప్టెంబర్6(జనంసాక్షి) :**

కారేపల్లి మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య శనివారం తనిఖీ చేశారు. ఎరువుల గోడౌన్ లలో ఉన్న ఎరువుల నిల్వలు, సేల్ రిజిస్టర్స్ ను పరిశీలించారు. సోసైటీలో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. కోమట్లగూడెం సెల్ పాయింట్‌కు యూరియా అందిస్తామన్నారు. ఈసందర్భంగా రైతులతో డీఏవో మాట్లాడారు. నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా తక్కువ ఖర్చు అధిక ఫలసాయం వస్తుందన్నారు. యూరియా బదులు నానో యూరియా వాడకం చేయాలని సూచించారు. నానో టెక్నాలజీ తో నత్రజని వృద్ధాకాకుండా ఆకు ద్వారా మొక్కకాండం వరకు చేరుతుందన్నారు. నానో యారియా లిక్విడ్‌తో పురుగు మందు కలుపుకోని పిచికారి చేసుకోవచ్చన్నారు. రైతులు ఆలోచన మారాలని నానో యూరియా పై ఉన్న అపోహలు తొలగించుకోవాలని కోరారు. రైతులకు అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. డీఏవో వెంట ఏఈవో బీ.నరేష్ తదితరులు ఉన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలి

### వినాయక శోభాయాత్రలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**కామేపల్లి,సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం కొత్త కాలనీ సెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణనాథుడు కొలువై నవరాత్రి పూజలు, ఉత్సవములు జరుపుకొని శనివారం నాడు తన మాతృమూర్తి గంగమ్మ ఒడిలో నిమజ్జనం జరుపుకోవడానికి శోభాయాత్రగా బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు.వారు మాట్లాడుతూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంత మంది యువకులు అసాంఘిక పని పని అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని,ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంత మైన వాతా వరణంలో నిమజ్జన కార్య క్రమాన్ని జరుపు కోవాలని యువకు లకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంట లతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు.మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని,గణపతి బప్పా మోరియా,జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు,బోడ గణేష్,గూగులోతు కిషన్ బోడ రాజు,పాడిబండ్ల ప్రసాదు, డేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బోడ గణేష్,తురక బిక్షం రాయల ఉపేందర్, తురక రవి,హరి,గొడుగు సాయి మంజుల వెంకన్న భాస్కర్,బత్తుల ఉమారాజు, మంజుల రామారావు గంట శ్రీను,బత్తుల వెంకన్న,ఎంద్ర సత్యం,గుగులోత్ రవి, మహిళలు యువకులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.







## రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### తడకమళ్ళ రవికుమార్ టీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)



తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రంలో రైతులకు యూరియా దొరకక పి ఎస్ సి ఎస్ కేంద్రాల వద్ద చెప్పులు క్యూ లైన్లు పెట్టి పడికాపులు కాసే పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు ఎలాంటి యూరియా కొరత లేకుండా యూరియా సరఫరా చేసిందని అప్పుడు కేంద్రంలో ఉన్నది కూడా బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు లేని కొరత ఇప్పుడు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శమని ఆరోపించారు. రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి దాపురించిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో స్పందించి రైతులకు సరిపడే యూరియా అందుబాటులోకి తేవాలని నిబంధన లేకుండా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):




గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. శనివారం స్థానిక 45వ వార్డు విద్యానగర్ లో గజానన్ కమిటీ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల వల్ల భక్తి భావం పెంపొందుతుందని అన్నారు.ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి మంచి జరగాలని ఆకాంక్షించారు.గజానన్ కమిటీ ఆధ్వర్యంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ నవరాత్రి ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని అన్నారు.21 కేజీల గణపతి లడ్డూను జిల్లేపల్లి కృష్ణ, నాగమణి రూ.20116కు సొంతం చేసుకున్నారు.మూడు కేజీల లడ్డూను రాజుపేట అవనిజ రూ.12116కు దక్కించుకున్నారు.కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ లక్కీ డ్రా లో హర్షిత్ 11కేజీల లడ్డూను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో రత్నవత్ ప్రశాంత్, మునగాల సంతోష్, మాధురి, గూడూరు రోజా, వెంకటేశ్వర్లు, భూక్య శివ, రిషికేష్, సంతోష్, వినయ్, విశ్వనాథ్, భావన,శివసాయి, నరసింహ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా బత్తినేని వైద్యక్యాంపులు

### బిపి, షుగర్,కంటి 60వ ప్రత్యేక క్యాంపు

బోనకల్ , సెప్టెంబర్ 6 (జనం సాక్షి):





మండల కేంద్రంలో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్, కంటి 60 వ క్యాంపు ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణం లో నిర్వహిస్తున్నట్లు యంగల ఆనందరావు ఓ ప్రకటన లో శనివారం తెలిపారు. నేటితో క్యాంపు ఐదేళ్ళు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో బిపి, షుగర్, జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఎస్ లావణ్యలు వైద్య సేవలందిస్తున్నటు తెలిపారు. ఈ క్యాంపులో ఎఫ్ బి ఎస్, పి ఎల్ బి ఎస్, హిమోగ్లోబిన్, సిరమ్ క్రియాటిన్ పరీక్ష లు నిర్వహించి, రూ.100 కే నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపును మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగంచుకోవాలని కోరారు.

## హైవే అధికారులు రైతుల విద్యుత్ లైన్లు తొలగింపు

○నెలలు గడుస్తున్న పునరుద్దరణ చేయని వైనం ○సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్, సెప్టెంబర్ 6 ( జనంసాక్షి): గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు గత ఐదు నెలల క్రితం బోనకల్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామ సమీపంలో విద్యుత్ లైను తొలగించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో శనివారం బోన కల్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న హైవే కార్యాల యం వద్ద రైతులు సమస్యను పరిష్కరించాలని వాహన రాకపోకలను అడ్డుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆనంద రావుమాట్లాడుతూ గత ఐదు నెల క్రితం రైతులకు వ్యవసాయ మోటార్లు ఉపయోగించే లైన్లను హైవే పనుల నిమిత్తం తొలగించారు. సత్వరమే క్రొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్దరణ చేస్తామని హైవే అధికారులు తెలిపినప్పటికీ, నేటికి నెలలు గడస్తున్నా పునరుద్దరణ చేయకపోవడం దారుణమని అన్నారు. రైతులు కార్యాలయం చుట్టూ తిరిగి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యుత్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా సమస్య పరిష్కరం చలేకపోయారని అన్నారు. దీంతో రైతులతో కలిసి హైవే కార్యాలయం వద్ద ధర్నా చేశామని, దీంతో హైవే అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించకుండా రైతులను వేదిస్తే పెద్ద ఎత్తున రైతులతో హైవే పనులను అడ్డగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతులు, సిపిఐ , కాంగ్రెస్ నాయకులు వంగాల నరసింహ, మడుపల్లి వెంకటేశ్వర్లు, యాదాల రవి, సాధినేని సురేష్, టిడిపి కార్య దర్శి కొంగర జగన్, ఏనుగు రవికుమార్, గాదె నర్సోత్తమ రెడ్డి, పెద్దప్రోలు సైదులు , వంగాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

## 10 రోజుల "సంకల్ప" అవగాహన కార్యక్రమం

ఖమ్మం, సెప్టెంబర్ 05 (జనంసాక్షి): ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంకల్ప 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో భాగం గాఖమ్మం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ సఖి ఓ ఎస్ సి,,శక్తి సదన్లు, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్-181,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ - 1098, సైబర్ క్రైమ్-1930 ల గురించి అవగాహన,లింగ సమానత్వం, మహిళా సాధికారత, సమానత్వం,ఆడపిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన, స్కిల్ డెవలప్మెంట్ డిజిటల్ లిటరసీ , కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు ఐ ఇ సి మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ





కార్యక్రమంలో మహిళా సాధికార కేంద్రం కోఆర్డినేటర్ ఎస్ డి సమీన్, ఎస్ ఎఫ్ ఎల్ సతీష్,కళాశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం


సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.శనివారం స్థానిక 45వ వార్డు విద్యానగర్ లో గజానన్ కమిటీ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల వల్ల భక్తి భావం పెంపొందుతుందని అన్నారు.ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి మంచి జరగాలని ఆకాంక్షించారు.గజానన్ కమిటీ ఆధ్వర్యంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ నవరాత్రి ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని అన్నారు.21 కేజీల గణపతి లడ్డూను జిల్లేపల్లి కృష్ణ, నాగమణి రూ.20116కు సొంతం చేసుకున్నారు.మూడు కేజీల లడ్డూను రాజుపేట అవనిజ రూ.12116కు దక్కించుకున్నారు.కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ లక్కీ డ్రా లో హర్షిత్ 11కేజీల లడ్డూను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో రత్నవత్ ప్రశాంత్, మునగాల సంతోష్, మాధురి, గూడూరు రోజా, వెంకటేశ్వర్లు, భూక్య శివ, రిషికేష్, సంతోష్, వినయ్, విశ్వనాథ్, భావన,శివసాయి, నరసింహ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


## విఘ్నాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో ఉండాలి

### సామాజిక సేవకులు కంచర్ల సందీప్

మునుగోడు సెప్టెంబర్ 06 (జనంసాక్షి):



మునుగోడు మండల కేంద్రం రెండో వార్డు ఐకాన్ యూత్ స్టార్ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణపతి మండపంలో నవరాత్రులు పూర్తి చేసుకుని నిమజ్జనానికి ముందు లడ్డు వేలంపాటలో మండల కేంద్రానికి చెందిన సమాజ సేవకులు కంచర్ల సందీప్ పాల్గొని పాట పాడి 8516 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ మండల ప్రజలు విఘ్నాలు తొలగిపోయి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,ప్రతి యేటా దేశవ్యాప్తంగా గణపతులు ఏర్పాట్లు చేస్తున్నారు కానీ మట్టి గణపతులు ఎక్కడా కూడా కనిపించడం లేదని, కనీసం అక్కడక్కడైనా మట్టి గణపయ్యలను ఏర్పాట్లు చేసి,నిమజ్జనం చేస్తే కొంతైనా పర్యావరణాన్ని రక్షించిన వాళ్ళమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాట గణేష్,మధు,ఉదయ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద జర్నలిస్టుల ఇండ్ల విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తా..

## జర్నలిస్టు డే వేడుకల్లో ఎంపీడీవో జమలారెడ్డి






**బూర్గంపహాడ్ సెప్టెంబరు 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో అర్హత కలిగి నిరుపేదలుగా ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విషయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి సమస్యను తీసుకువెళతానని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. శనివారం బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన జర్నలిస్టు డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజంలో నాల్గవ స్తంభంగా ఉన్న జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా కృషిచేస్తున్న జర్నలిస్టులు మార్గదర్శకులన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులు కడుపేద పరిస్థితులు ఎదుర్కొం టున్నారని, వారి సమస్యలు ప్రభుత్వం పరిష్క రించాలని కోరారు. అర్హత కలిగిన నిరుపేద జర్నలిస్టుల ఇళ్లస్థలాలు కేటాయింపు విషయం లో ప్రభుత్వం పునరాలోచన చేయాలని, మండల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయమై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లి ఇళ్లు మంజూరు చేసేలా కృష చేస్తానన్నారు. అనంతరం జర్నలిస్టు డే వేడుకల్లో పాల్గొని కేక్ కట్చేసి జర్నలిస్టులను శాలువాతో సత్కరించారు. ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై మేడా ప్రసాద్, ఎంపీవో బాలయ్య, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రెస్ క్లబ్లో జర్నలిస్టు డే వేడుకలకు అధికారులతో పాటు మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనులతో పాటు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఇంగువ రమేష్, బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి తదితరులు హాజరై జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్, గౌరవ అధ్యక్షుడు తోకల మోహన్రావు, కోశాధికారి గొడపర్తి రాంబాబులతో పాటు క్లబ్ సభ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.




# ట్రినిటీలో ఉపాధ్యాయ దినోత్సవం

**చౌటుప్పల్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
మున్సిపల్ కేంద్రం ట్రినిటీ హైస్కూల్ లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థి ఉపాధ్యాయులను ట్రినిటీ హైస్కూల్ డైరెక్టర్, ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సాగిన పాండవ బస్తీ గణనాథుడి శోభాయాత్ర

# మహా అన్నదాన కార్యక్రమం






**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం పాండవ బస్తి లో శ్రీ గణేశ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించు కొని శ్రీకృష్ణ దేవాలయ ప్రాంగణం లో కొలువుదీరిన గణనాథునికి తొమ్మిది రోజు లు ధూప దీప నైవేద్యాలతో పాండవ బస్తి శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శుక్రవారం గణనాథుడు సాభాయాత్రను అట్టహాసంగా నిర్వహించి గోదావరి నదిలో గంగమ్మ గుడికి చేర్చారు. శ్రీ గణనాథుడిని బూర్గుంపహాడ్ పట్టణ పురవీధులలో మేళతాళాలు, నృత్యాలతో, విద్యుత్ కాంతుల వెలుగులలో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ముందుగా 31 వ తారీకు ఆదివారం పాండవ బస్తి శ్రీకృష్ణ కమిటీ, పల్లంటి రఘు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రతి ఏడాది జరుపుకున్న విధముగా ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీకృష్ణ కమిటీ సభ్యులు తెలిపారు. పాండవ బస్తి శ్రీ గణేష మండపం వద్ద నిర్వాహకులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం ఏర్పాటు చేయగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాండవ బస్తి శ్రీకృష్ణ కమిటీ సభ్యులు కమిటీ నిర్వాహకులు, భక్తులు, యువకులు తదితరు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లోని మెయిన్ రోడ్ దుస్థితిపై సీఎంకు ఫిర్యాదు..

## ○అన్నెపర్తి జ్ఞాన సుందర్... టీపీసీసీ అధికార ప్రతినిధి.. ○స్పందించిన జిల్లా జిల్లా యంత్రాంగం..

## ○నాలుగు రోజుల్లో పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడి..

**తుంగతుర్తి సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**
నియోజకవర్గ కేంద్రంలోని మద్దిరాలకు వెళ్లే మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారడంతో వాహనదారులతోపాటు పాదచారులకు ఇబ్బందిగా ఉండి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతూ గత నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఈ ఎన్ సి అధికారులకు తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన రాష్ట్ర ఈఎన్సీ అధికారులు సూర్యాపేట జిల్లా ఆర్ అండ్ బి అధికారులకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ ఆదేశాలు ఇవ్వడంతో శనివారం రోడ్డు భవనాల శాఖ ఈ ఈ సీతారామయ్య .డి ఈ పద్మావతి ఏఈ యుగంధర్. మండల కేంద్రానికి చేరుకొని మెయిన్ రోడ్ పై ఉన్న గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ రోడ్డు లోని గాంధీ విగ్రహం నుండి కోర్టు బిల్డింగ్ వరకు సిసి రోడ్డు వేయనున్నట్లు తెలిపారు ఈ విషయంపై జిల్లా అదనపు కలెక్టర్ తో అనుమతి తీసుకోనున్నట్లు తెలిపారు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని వారం రోజుల్లో ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు మండల కేంద్రంలోని ప్రధాని రహదారి రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరైన అయిందని తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి అస్తవ్యస్తంగా ఉండడంతో వాన దారులు ప్రజలు అనేక అవస్థల గురవుతున్నారు అని అన్నారు ముఖ్యంగా హాస్పిటల్కు, కోర్టుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. అంతేకాక అంబేద్కర్ విగ్రహం నుంచి వెలుగు పల్లి పోయే రోడ్డు పూర్తిగా గుంతల మై ఉండడంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారిందనిఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మరియు ఆర్ అండ్ ఈఎంసి గత నెల 25 వ తారీకున విజ్ఞాపన పత్రాలు సమర్పించినట్లు తెలిపారు దీంతో స్పందించిన ముఖ్యమంత్రి మరియు మంత్రి వెంకట్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు నాలుగు రోజుల్లో అధికారులు స్పందించకపోతే మళ్లీ సీఎం మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే సంబంధిత శాఖ మంత్రి తో పాటు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామ్మోహన్రావు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు. సెక్రటరీ రవికుమార్. తెలంగాణ సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షుడు సురేష్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కొండరాజు కాంగ్రెస్ నాయకులు అజయ్. జలంధర్. సూరయ్య. అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా విడుదల



**వేములపల్లి సెప్టెంబర్ 06 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ల పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ కార్యాలయములో పబ్లికేషన్ చేయ్యడం జరిగిందని వేములపల్లి ఎంపిడిఓ దండ జితేందర్ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుండి 9 వరకు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించుటకుతెలియజేయలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డు కైవసం చేసుకున్న

## బాబా ఇన్రాఫ్రా డెవలపర్స్ అధినేత ఎం.ఎ మజీద్ బాబా

**భువనగిరి, సెప్టెంబర్ 6(జనం సాక్షి)**
భువనగిరి పట్టణంలోని క్రిస్టల్ టౌన్షిప్ ఆవరణలో వినాయక భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినటువంటి గణనాధుని యొక్క నవరాత్రులలో నిమజ్జన శోభాయాత్రలో భాగంగా క్రిస్టల్ టౌన్షిప్ బాబా ఇన్రాఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా ఆ యొక్క భక్త భజన మండలి వారు నిర్వహించిన వేలంపాటలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాధుని యొక్క లడ్డును వేలంలో కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఏ మజీద్ బాబా మాట్లాడుతూ కులాలకు మతాలకతీతంగా భువనగిరి పట్టణంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రిస్టల్ టౌన్షిప్ వెంచర్లో అందరూ ఐకమత్యంతో గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ వినాయక భక్త భజన మండలిని ఏర్పాటు చేసుకుని నవరాత్రులు గణనాధుని యొక్క పూజలను చాలా ఘనంగా నిర్వహించడం భక్తిశ్రద్ధలతో ఇలాంటి కార్యక్రమాలు స్నేహభావాన్ని పెంపొందించే విధంగా కులాలతో మతాలతో ఈ



రాష్ట్రంలో గాని దేశంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిసిమెలిసి ఉండేటట్టు ఈ యొక్క వెంచర్లో పూజలు అందుకున్నటువంటి గణనాధుని యొక్క భక్త భజన మండలి స్ఫూర్తిగా ఉండాలని ఇదే స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగే విధంగా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా జీవించే విధంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి : సిపిఎం

**రామన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
మండలంలో రైతాంగానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత 20 రోజులుగా యూరియా సకాలంలో సక్రమంగా రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని అందరికీ సరిపడా యూరియా అందించడం కోసం వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు కృషి చేయాలని విన్నవించారు. ఇప్పటికే వరి తదితరుల పంటలకు యూరియా అందకపోవడంతో పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్ రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, తొలుపునూరి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్, శానాగొండ వెంకటేశ్వర్లు,బావండ్లపల్లి సత్యం,బండ జగన్మోహన్ రెడ్డి, శానాగొండ రాము, జనపాల లక్ష్మణ్, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్ వెంకటేశ్వర్లు

**చంద్రుగొండ, ఆగస్టు 6 (జనంసాక్షి):**



చంద్రుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ పిఎస్ హెచ్ఎం ఎన్ వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డిఇఓ బి నాగలక్ష్మి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఎన్ వెంకటేశ్వర్లను పలువురు అభినందించారు.

## గడ్డం శ్రీనివాసరెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**రామన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
మండలంలోని శోభనాద్రిపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. శనివారం కలెక్టరేట్ లో జరిగిన గురుపూజోత్సవంలో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డీఈవో సత్యనారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ రెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శోభనాద్రిపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేను వచ్చిన సంవత్సరం కాలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేశానని అన్నారు. ఈ అవార్డుతో నాపై బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. నేను పనిచేసే పాఠశాలను జిల్లాలో ముందు వరుసలో నిలపడానికి కృషి చేస్తానని తెలిపారు.





## పేద ప్రజల పాలిట పెన్నిధి నరేంద్ర మోడీ

**మధిర, సెప్టెంబర్ 6 జనంసాక్షి:**
పేదల పెన్నిధి ప్రధాన్ నరేంద్ర మోడీ అని బిజెపి నాయకులు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అనేక రకాల నిత్యవసర వస్తువుల మీద,వైద్య పరికరాల మీద, వ్యవసాయ పనిముట్ల మీద ఇలా అనేక రకాల వస్తువుల మీద సామాన్యులకు భారంగా ఉన్నటువంటి ఊూ ని పెద్ద మొత్తంలో 18%, 12% నుంచి, 5%,0% మేర భారీగా పన్ను శాతానికి తగ్గించి పేద ప్రజలపై భారాన్ని తొలగించినందుకు గాను అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న వికసిత్ భారత్ దిశగా పనిచేస్తున్న.నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు ప్రధాని మోడీకి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ భారతీయ జనతా పార్టీ మధిర మండల టౌన్ శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు.మండల, టౌన్ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, శివరాజు సుమంత్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కాంటెస్ట్ అభ్యర్థి పెరుమాళ్లపల్లి విజయరాజు అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా నాయకులు కుంచం కృష్ణారావు,శేఖర్ రెడ్డి, సోమేశ్వరావు, బడిశా అర్జునరావు, మండల నాయకులు మాదిరాజు సాయి, పగడాల నాగేంద్ర బాబు, జడ కృష్ణ, నరసింహరెడ్డి, దినకర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నకిరికంటి కాశమ్మకు రామనాథం నివాళి

**మధిర, సెప్టెంబర్ 6 జనంసాక్షి:**
మధిర పట్టణానికి చెందిన స్వర్గీయ నకిరికంటి శేషు సతీమణి నకిరికంటి కాశమ్మ (80) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో



మృతి చెందారు.శనివారం ఆమె భౌతికకాయాన్ని ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# కాంట్రాక్టు కార్మికుల లాభాలలో కార్మికులకు రూ.20 వేలు ఇవ్వాలి

**టేకులపల్లి, సెప్టెంబర్ 6(జనంసాక్షి):**
సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమతో వచ్చిన లాభాలలో రూ. 20 వేలు బోనస్ గా ఇవ్వాలని జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, రామ్ సింగ్ లు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లి మండలంలోని సింగరేణి హైటెక్ కాలనీలో, కే ఓ సి పి ఓ కార్యాలయం వద్ద విడివిడిగా ఈ నెల 12న చలో ప్రజాభవన ప్రచారంలో భాగంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పర్మినెంట్ కార్మికులు 40 వేల మంది ఉండగా, కాంట్రాక్టు కార్మికులు 30 వేల మంది 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారని అన్నారు. ఒక్క పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో 10 మంది





కాంట్రాక్టు కార్మికులతో పని చేయించు కుంటున్నారని, తక్కువ వేతనాలు ఇవ్వడం మూలానే సింగరేణిలో లాభాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ లాభాలలో పోయిన సంవత్సరం 5 వేలు రూపాయలు మాత్రమే కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వడం జరిగిందని, కాంట్రాక్టు కార్మికుల శ్రమకు ఫలితంగా ఈ వార్షిక లాభాలలో 20వేల రూపాయలను కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాలుగా కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులనే జీతాలు పెంచుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, 20 నెలలు దాటినా ఈ హామీ అమలు కాలేదన్నారు. ఈ హామీల అమలు కొరకు, ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం మీద ఒత్తిడి పెంచేందుకు కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులతో ఈ నెల 12న హైదరాబాదులోని చలో ప్రజాభవన్ కు తరలిరావా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జరుపుల సుందర్, కుడుదుల వీరన్న,రామ్ కుమర్, బాలు, శివయ్య, షఫీ, నాగమణి, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనం సందర్భంగా శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తిరుమలానగర్ లోని మహాగణపతిని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. వారివెంట సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, తిరుమల నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక సిపిఐ నాయకులు, పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# చేతి కందిన పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు

## గిరిజన రైతులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలి





**టేకులపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటున్న పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేయడం దుర్మార్గమని, వారి ఆగడాలు నశించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, డివిజన్ నాయకులు జర్పుల సుందర్ అన్నారు. మండలంలోని సంపత్ నగర్ గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన రైతు ఎల్లయ్య, సిద్ధారం గ్రామానికి చెందిన రైతు జబ్బా రమేష్ లకు చెందిన ఇద్దరి రైతుల పత్తి చేను సుమారు 5 నుండి 6 ఎకరాల భూమిలో చేతికొచ్చిన పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు పీకివేసి ధ్వంసం చేయడం దారుణం అన్నారు. ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి రైతుల అప్పులు చేసి ఇబ్బందులకు గురవుతా ఉంటే మరో రెండు నెలలు అయితే చేతికి వచ్చే పంటను ఫారెస్ట్ అధికారులు మానత్వం లేకుండా పంటను ధ్వంసం చేయటం సరికాదని, పంట వేయక ముందుకు రాని ఫారెస్ట్ అధికారులు, పంట వేశాక మూడు నెలల తర్వాత చేతి కందిన పంటను ధ్వంసం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారుల అతి నిర్వాకం వలన గిరిజన రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని, ఎకరానికి నష్టపరిహారం 70 వేల రూపాయలను ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. నిండు పైరును ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు గత కొన్ని ఏళ్లుగా పంట సాగు చేసుకుంటున్న గిరిజన రైతుల భూములలో మొక్కలు వేస్తామని రైతులకు బెదిరించడం సరికాదని, జీవనాధారంగా సాగు చేసుకుంటున్న భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు అడ్డుపడితే సహించమని, ఆదివాసి గిరిజనుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఎన్నో ఏళ్లుగా జీవనాధారంగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న ఆదివాసి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా ఫారెస్ట్ అధికారులు గిరిజన రైతులపై దాడులు నిలిపివేయాలని, వారు సాగు చేసుకుంటున్న భూములలో వేసిన పంటలను ధ్వంసం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఫారెస్ట్ అధికారులు రైతులక జోలికి వస్తే సహించేది లేదని, ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతుల పట్ల ఫారెస్ట్అధికారుల దౌర్జన్యాన్ని ఆపాలని, రైతులకు పోడు భూములు పట్టా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



# వాతావరణ అనుకూలతను బట్టి పంట కోతలను చేసుకోవాలి

## పెసర, పత్తి పంటలను పరిశీలించిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర

**చింతకాని, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** చింతకాని మండలంలో పందిళ్ళపల్లి గ్రామంలో పెసర, పత్తి పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పరిశీలించారు. పెసర పంటను పరిశీలిస్తూ రైతులందరూ కూడా తగిన సమయంలో పంటలను వాతావరణ అనుకూలతను బట్టి పంట కోతలను చేసుకోవాలి పత్తి పంట పొలాలలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని పంటలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి, తక్షణ రికవరీ కొరకు 13-0-45 నీటిలో కరిగే ఎరువులు ఒక లీడర్ నీటికి ఐదు నుంచి పది గ్రాములు చొప్పున పిచికారి చేయాలి అని రైతులందరూ కూడా నానో యూరియాను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస, వ్యవసాయ విస్తీర్ణ అధికారి బి కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు సిటీ కేబుల్ భాస్కర్ అకాల మృతి

## ❑ నివాళులర్పించిన ప్రముఖులు ❑ అంతిమ యాత్రలో పాల్గొన్న జర్నలిస్టులు..





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి)** సీనియర్ పాత్రికేయుడు సిటీ కేబుల్ వ్యాఖ్యాత దండ భాస్కర్ (52) గుండె పోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరు బాలు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు తదితర నాయకులు నివాళులర్పించారు. మిర్యాలగూడ జర్నలిస్టులు అంతిమయాత్ర లో పాల్గొని తమతో పాటు పనిచేసి అకాల మరణం పొందిన మిత్రు డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అంతిమయాత్ర లో జర్నలిస్టులు మంద సైదులు, కలిమెల నాగయ్య, గూడపూరి వెంకన్న, గుండా మహేష్, మనోజ్, అయూబ్, నాజీమ్, చెన్నూరి రవికుమార్,, కరుణాకర్, రమేష్, జయరాజు, నాగరాజు,, నాగేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బొటని బాలాజీ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు




**దమ్మపేట సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రంలోని స్థానిక బోటనీ బాలాజీ పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ అనంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆటపాటలతో అలరిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం యొక్క గొప్పతనాన్ని తెలుసుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధించి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనం తరం లైన్స్ క్లబ్,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువుల యొక్క విశిష్టతను తెలుపుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులని,గురువులు పిల్లలకు రెండవ తల్లిదండ్రులని పిల్లల భవిష్యత్ కార్యచరణలో భాగంగా దిశా నిర్దేశం చేసేది గురువులేనని అటువంటి గురువులను సత్కరించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ నర్సన్,లైన్స్ క్లబ్,వాసవి క్లబ్ సభ్యులు దారా మల్లికార్జునరావు,అత్యం వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లోనూ ముందుండాలి

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ..



**కోదాడ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి రామారావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు.మూడు రోజుల క్రితం రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలో కోమరబండ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలవడం సంతోషకారన్నారు.భౌషత్ లో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందు, పి ఈ టి కొండల్, శేషు గిరి చందూలాల్ సత్యనారాయణ రెడ్డి ఖలీల్ అహ్మద్ గిరి జ్యోతి మేడం పిడతల శ్రీను ఏడుకొండలు పిడిమత్స్యశాఖ డైరెక్టర్ నాగుల్, అబ్దుల్ రెహమాన్, రాయపూడి రమేష్, వరద చారి తదితరులు పాల్గొన్నారు.

# పినపాక జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణ



**పినపాక, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** పినపాక మండలంలోని పినపాక జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు డే సందర్భంగా మానవతా దృక్పథంతో పినపాక జర్నలిస్టుల సంఘం తమ సేవా కార్యక్రమంతో చాటుకుంది. మండలంలోని పినపాక గ్రామానికి చెందిన కొండ్రు సుశీల భర్త వీరయ్య ఆకస్మికంగా కన్నుమూసిన నేపథ్యంలో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని గమనించిన పినపాక జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు ముందుకు వచ్చి సహాయం అందించారు. జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణ చేసి పరామర్శిం చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన జర్నలిస్టులు, సంఘం ఎల్లప్పుడూ ప్రజల పక్కనే ఉంటుందని, అవసరమైన చోట సహాయం చేసేందుకు ముందుంటుందని హామీ ఇచ్చారు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాకుండా భవిష్యత్తులో కూడా తగినంత సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ %-% “జర్నలిస్టు అంటే కేవలం వార్తలు రాయడమే కాదు, సమాజానికి అవసరమైన సందర్భంలో అండగా నిలబడటమూ బాధ్యతే” అని అభిప్రాయపడ్డారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టి, ప్రజల్లో మానవతా విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక జర్నలిస్టుల సంఘం గౌరవ సలహాదారు యాగమాటి గంగాధర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు, కొత్త దామోదర్ గౌడ్, క్లబ్ అధ్యక్షులు సత్రపల్లి సారయ్య, ఉపాధ్యక్షులు వాగబోయిన సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి అతే లక్ష్మణ్ రావు, కోశాధికారి కన్నె రమేష్, కమిటీ సభ్యులు గోడిశాల చంద్రం, రాము గ్రామస్తులు పాల్గొని సహాయాన్ని అందించారు.

# ఆర్థిక లావాదేవీల విషయమై వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన గడిపర్తి శ్రీనివాసరావు(ఫైల్)



కారేపల్లి ఆత్మహత్య చేసుకున్న గడిపర్తి శ్రీనివాసరావు

**కారేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :**
స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే విభేదాలు వచ్చి మనస్థాపం చెందిన గడిపర్తి శ్రీనివాస్(53) అనే వ్యక్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందు, కారేపల్లి మండలాలలో సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించి మృతి భార్య గడిపర్తి రమ పిర్యాదు ప్రకారం.. కారేపల్లి మండలం మొట్లగూడెంకు చెందిన గడిపర్తి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. ఇల్లందు కు చెందిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కు మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల ఉన్నాయి. కొంత కాలంగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే వివాదం నడుస్తుంది. రూ.1.50 కోట్లు రావాలని గడిపర్తి శ్రీనివాసరావు తెల్పుతుండటో ఈ విషయమై శు క్రవారం ఖమ్మంలో బంధువుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఆర్థిక మోస పోవటంతోపాటు పంచాయతీ లో దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి వ్యక్తిగతం దూషించటంతో మనస్థాపంతో శ్రీనివాసరావు స్వంత గ్రామంలో మొట్లగూడెంలోని తన చేను వద్దకు కారులో చేరుకోని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భార్య గడిపర్తి రమ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి
# గిరిజన మహిళ మృతి

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్న ఆళ్లపల్లి ఎస్సై ముత్తినేని సోమేశ్వర్**

**అల్లపల్లి మండలం సెప్టెంబర్ 6 (జనంసాక్షి క్రైమ్ న్యూస్)**



పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దేవయ్య గుంపుకి చెందిన మడివి దేవయ్య,పెద్ద కూతురు గంగమ్మ వయసు(17)గత కొన్ని రోజుల క్రితం తేదీ:(23.08.25)తారీకున తన తల్లిదండ్రులు మేకలను తోలుకొని అడవికి వెళ్ళమని చెప్పగా వెళ్లకపోవడంతో తన తల్లిదండ్రులు మృతురాలు గంగమ్మను మందలించగా,అందుకు క్షణికావేశంలో అదే రోజు సాయంత్ర సమయంలో గడ్డి మందు తాగగా చూసిన వారి కుటుంబ సభ్యులు వైద్యం కోసం కొత్తగూడెం ఆస్పత్రికి తీసుకుని వెళ్లి వైద్యం చేపించగా అక్కడ పరిస్థితి విషయ మించడంతో మెరుగైన వైద్యం కొరకు ప్రైవేటు హాస్పిటల్ కి తీసుకు వెళ్ళమని డాక్టర్లు చెప్పగా ఆర్థిక పరిస్థితుల కారణంగా తీసుకు వెళ్లలేక ఇంటికి తీసుకువచ్చి ఇంటి దగ్గరే మందులు వాడుతున్న కాని ఆరోగ్యం క్షీణించడంతో (6.9.25) తెల్లవారుజామున మా పెద్ద కూతురు గంగమ్మ చనిపోయింది అని తన తండ్రి దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ తెలిపారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

**కోదాడ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
ఖానాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడి శనివారం నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది.శోభాయాత్రలో గణనాథుని విగ్రహాన్ని అలంకరించి ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది... శోభాయాత్రలో డప్పుల చప్పుళ్లు, కోలాటాల నడుమ చిన్నారులు, యువకులు నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. జయ జయ ధ్వానాల మధ్య 'పుర' వీధులు వినాయక నిమజ్జన శోభాయాత్రతో పులకించిపోయాయి. గణేశాయ.. పానీలాయా.., గణపతి బొప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా, భోలో గణేశ్ మహారాజ్కో జై.. అంటూ భక్తిపారవశ్యంతో భక్తులు గణనాథునికి 'ఘన'మైన వీడ్కోలు పలికారు. ఏకదంతుడిని సాగనంపేందుకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామంలో పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.





## కేజీబీవీ ఉపాధ్యాయులకు
# ఉత్తమ అవార్డులు

**కారేపల్లి, సెప్టెంబర్6(జనంసాక్షి) :**
కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులకు నల్గురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. శనివారం ఖమ్మంలో కలెక్టరేట్‌లో కస్తూర్బాగాంధీ విద్యాలయాల ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ వేడుకలో నూరుశాతం ఫలితాలు సాధించిన కారేపల్లి కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య, ఉత్తమ ఉపాధ్యాయులుగా కే.కవిత, జీ.విజయమమత, ఎం.విజయక్ష్మి లను అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ శాలువతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.

## ప్రధాన మంత్రి దీపావళి కానుక

**చంద్రుగొండ, ఆగస్టు 6 (జనంసాక్షి):**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు దీపావళి కానుకగా పేద ప్రజలకు అవసరాల అయినటువంటి పలు వస్తువులపై జిఎస్టిని తగ్గించినందుకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్ మహిళా మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు జ్యోతి నాయకులు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ హవా పెరుగుతుందని దానిలో భాగంగానే చైనాలో నరేంద్ర మోడీకి ఘన స్వాగతం లభించడమే కాకుండా ఆయనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని తెలుపుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాను పెద్ద ఎత్తున గెలిపించాలని కోరారు.

# శివజ్యోతి నగర్ గణనాథుడికి ఘనమైన వీడ్కోలు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**
గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని రంగురంగుల విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించి మండపంలో కొలువుదీరిన పట్టణ కేంద్రంలోని శివజ్యోతి నగర్ మహాగణనాథుడు విశేష పూజలు అందుకొని గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ శివజ్యోతి నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశుడు భారీ జన సందోహం నడుమ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. శివజ్యోతి నగర్ మహాగణేశుడి శోభాయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజన కీర్తనలు, డాన్సులు చేస్తూ, రంగులు చల్లుకుంటూ, ప్రసాదాలు పంచుతూ సందడి చేశారు. శివజ్యోతి నగర్ గణేశుడి శోభాయాత్రలో మహిళలు, యువతీ యువకులు,చిన్నారులు, పోటాపోటీగా డాన్సులు వేశారు. వారి సందడి చూసి జనం ఫోటోలు, వీడియోలు తీసుకోవడానికి ఎగబడ్డారు. శివజ్యోతి నగర్ వినాయక శోభాయాత్రలో జరిగిన రోడ్లు గణేష్ నామస్మరణతో మార్మోగిపోయాయి. మహాగణేశుడి శోభాయాత్రలో కాలనీవాసులు ఇళ్లకు తాళాలు వేసి భారీగా శోభాయాత్రలో పాల్గొన్నారు. మహాగణేశుడి శోభాయాత్రలో మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. నవరాత్రులు విశేష పూజలు అందుకున్న మహాగణేశుడి శోభాయాత్రను చూసి కాలనీవాసులు ఉద్వేగానికి లోనయ్యారు. గణేష్ శోభాయాత్ర ఆహ్లాదకర వాతావరణంలో కుల మతాలకు అతీతంగా ఆత్మీయ సోదర భావంతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ముక్తకంఠంతో వెళ్లి రావయ్యా గణపయ్యా అంటూ తుది వీడ్కోలు పలికారు. గణేష్ నవరాత్రి వేడుకలు, మహాగణపతి శోభాయాత్ర విజయవంతం కావడంలో శివజ్యోతి నగర్ ఉత్సవ కమిటీ ప్రతిష్ట ప్రణాళిక, కాలనీవాసుల సూచనలు, సలహాలు, సమిష్టి నిర్ణయాలతో గణేష్ నవరాత్రి వేడుకలు విజయవంతం చేశామని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.





# సాగర్ కాలువ లోకి దూసుకెళ్లిన కారు

**ఏదులాపురం మున్సిపాలిటీ గొల్లగూడెం వద్ద ఘటన**



**ఖమ్మం రూరల్, సెప్టెంబరు 06 (జనంసాక్షి):**
ప్రమాదవశాత్తు ఓ కారు సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన ఘటనలో డ్రైవింగ్ సీటులో కారు యజమాని మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం వద్ద శు క్రవారం రాత్రి జరిగింది. ప్రమాదానికి గురైన కారులో పెద్దతండా గ్రామ పరిధిలోని సాయిగణేష్ నగర్ కు చెందిన మర్లపాటి వెంకటేశ్వర్లు (38) మృతిచెందినట్టు పోలీసులు గుర్తించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు అక్కడి నుంచి శుక్రవారం రాత్రి తన సొంత కారులో ఖమ్మం వస్తుండగా.. గొల్లగూడెం వద్ద అదుపుతప్పి సాగర్ కాలువలోకి దూసుకుపోయింది. ఆ కారు పడిన ప్రాంతం నుంచి సుమారు 100మీటర్ల దూరం వరకు ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయింది. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ సీఐ రాజు వెంటనే గజ ఈతగాళ్లు, క్రేన్ సాయంతో సుమారు 3గంటల పాటు శ్రమించి కారును బయటకు తీశారు. డ్రైవింగ్ సీటులో ఉన్న వెంకటేశ్వర్లు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించి.. కేసునమోదు చేశారు.

# శాంతియుతంగా ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి): కొండమల్లేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాలలో గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలు శనివారం శాంతియుతంగా ముగిశాయి. సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్ ల ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాలు ఎటువంటి అనర్థాలు లేకుండా సాఫీగా జరిగాయి. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడంతో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయకులను నిమజ్జనం చేశారు. రాత్రి వేళల్లో కూడా భక్తులకు సౌకర్యంగా ఉండేలా లైటింగ్ సదుపాయాలను కూడా అధికారులు ముందస్తుగానే అమర్చారు. భద్రతా చర్యల్లో ఎలాంటి లోటు లేకుండా చూసారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయడంతో పట్టణంతోపాటు గ్రామాలలో ఎక్కడా రద్దీ లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఐ అజ్మీరా రమేష్ మాట్లాడుతూ పోలీసుల ఆంక్షల నేపథ్యంలో గణేష్ మండప నిర్వాహకులకు కొద్దిగా ఇబ్బందులు ఎదురైనప్పటికీ కూడా పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ శోభాయాత్రలకు, నిమజ్జన వేడుకలకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీలకు, మండల ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గణేష్ మండపాలపై ప్రత్యేక దృష్టి సారించి వినాయక చవితి మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు పోలీస్ సిబ్బంది చేసిన విశేష సేవలను అభినందిస్తూ పోలీస్ స్టేషన్ సిబ్బందికి, రెవెన్యూ, ఎలక్ట్రికల్ అధికారులను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు..

**ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలి..**

**రమేష్ బాబు.. సహాయ వ్యవసాయ సంచాలకులు..**



తుంగతుర్తి సెప్టెంబర్ 6 (జనంసాక్షి) వ్యవసాయ రైతులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను 40 నుంచి 50 శాతం సబ్సిడీపై రైతులకు అందించనున్నట్లు తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు కార్యాలయంలో అందుబాటులో ఉన్నవని తెలిపారు. ఎస్సీ ఎస్టీ మరియు చిన్న సన్న కారు ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 50% సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు తెలిపారు. పెద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లపై 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. అని అన్నారు ముఖ్యంగా తుంగతుర్తి వ్యవసాయ డివిజన్ పరిధిలో చేతితో లేదా బ్యాటరీ తో మందు కొట్టే పంపులు . పవర్ / తైవాన్ స్ప్రేయర్లు రొటొవెటర్లు. సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ . ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు ( కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు.పొలంగట్టు వరాలు చెక్కే యంత్రంలు. పవర్ వీడర్స్. బ్రష్ కట్టర్స్.పవర్ టిల్లర్స్. మొక్కజొన్న వలిచే యంత్రం.. వరిగడ్డి కట్టలు కట్టేయంత్రాలు రైతులకు సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు ఈనెల 15 తేదీలోగా ఆధార్ కార్డు. పట్టాదార్ పాస్ పుస్తకం. డిడి. దరఖాస్తు ఫారంతో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు,

# తక్షణమే రైతులకు సరిపడా యూరియాను అందించాలి

**యూరియా కొరతను నివారించాలి : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్**



భువనగిరి, సెప్టెంబర్ 6(జనం సాక్షి) యూరియా కొరతను నివారించి తక్షణమే రైతులకు సరిపడు యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు ముందు రైతులకు సరిపడు యూరియా అందించాలని ధర్నా నిర్వహించిన అనంతరం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి కి మెమోరండం ఇచ్చారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని ఎందుకు నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు. భువనగిరి మండలం, పట్టణంలో 28 వేల పైగా ఎకరాల భూమిలో 21 వేల ఎకరాల భూమిలో వరి, మిగతా 8 ఎకరాలలో పత్తి, కంది తోపాటు ఇతర పంటలకు సాగు చేసినారని,ఈ సాగు చేసిన పంటలకు 2000 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని మిగతా యూరియా ఎప్పుడొస్తదో రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో అని అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు, ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. ప్రైవేటు డీలర్లు ఒక్కొక్క యూరియా బస్తా పైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని, అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని, వారి లైసెన్సులు రద్దు చేయాలని, రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, కమిటీ సభ్యులు పర్వతి బాలకృష్ణ, వల్దాస్ అంజయ్య, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, నాయకులు కొత్త లక్ష్మయ్య, వల్దాసు వెంకటేష్, గాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనాలు



ఆత్మకూర్ ఎస్/ జనంసాక్షి: మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారం శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమం తో ముగిసాయి. మండల పరిధిలోని గ్రామాల్లో మొత్తం 140 చిన్న పెద్ద గణపతి విగ్రహాలను నెలకొల్పి 9రోజులు గా ఉత్సవాలు నిర్వహించారు. లడ్డు వేలం పాటలు, కోలాటం భజనలు నృత్యాలతో గణేశుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గట్టికల్ లో గణేశ్ లడ్డును 72,116. రూపాయలకు ఆర్ టి సి డ్రైవర్ ఏర్పుల వెంకన్న దక్కించుకున్నారు. నెమ్మికల్లో మహదేవ్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి శోభాయాత్ర లో యువకులు, మహిళలతో పాటు బాలలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేష్ మృతి వారి కుటుంబానికి తీరని లోటు

**మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి**

రామన్నపేట, సెప్టెంబర్ 6 (జనంసాక్షి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నకిరేకంటి మహేష్ మృతి ఎంతో బాధాకరమని వారి కుటుంబం పెద్దదిక్కు కోల్పోయిందని మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో మహేష్ అంత్యక్రియలు శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాల్గొని మృతదేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించి 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంట ఇదం శ్రీనివాస్, పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# గణనాధుని లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న సంతోష్ యాదవ్..

**వేలం పాటలో రూ. 1,45, 500 కు లడ్డు ప్రసాదం కైవసం..**



మర్రిగూడ సెప్టెంబర్ 6( జనంసాక్షి) మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద శనివారం లడ్డూ వేలం పాటను నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ వేలం పాటలో లడ్డూను రూ 1,45, 500 రూపాయలకు కైవసం చేసుకున్నాడు. అదేవిధంగా స్వామివారి కలశాన్ని కూడా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ఆదిదేవుడైన వినాయకుడి ఆశీర్వాదం గ్రామస్తులందరి మీద ఉండాలని ఎలాంటి విఘ్నమైన తొలగించాలని భగవంతుడిని మనస్పూర్తిగా కోరుకున్నట్లు అన్నారు. తొమ్మిది రోజులపాటు ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగలు, ఉత్సవాలు గ్రామస్తుల మధ్య ఐకమత్యాన్ని, ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. గణనాథుడి శోభాయాత్రను కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందని వెల్లడించారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించు కోవాలని జై గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరథ గౌడ్ అన్నారు.
శనివారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డు మెయిన్ రోడ్ స్నేహ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల 18వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. వేడుకలకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.
వినాయకుని ఆశీస్సులతో అందరూ మంచిగా ఉండాలని ఆకాంక్షించారు. లడ్డూ వేలం పాటలో బీఆర్ఎస్ పార్టీ 14వ వార్డు అధ్యక్షులు అన్నపూర్ణపు నరేందర్ గౌడ్ రూ. 18116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో 41 కేజీల లడ్డూకు నిర్వహించిన లక్కీ డ్రా లో రాజేష్ లలిత లడ్డూను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మనోజ్, సందీప్, బన్నీ, సంజయ్, చింటూ, నాని, సాయి, గోపి, కౌశిక్, గోపి, నసీర్, నదీమ్, అజయ్, రోహిత్, శ్రీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి

## వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం







హుజూర్ నగర్, సెప్టెంబర్ 6 (జనంసాక్షి): నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జర్నలిస్ట్ డే సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి సత్రం నందు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జర్నలిస్టులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్నారు. అనంతరం పేరూరి అశోక్ కుమార్, జ్యోతిలు 12,000 రూపాయల విలువ గల కూలర్ విలేకరులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, బచ్చు రామారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ రాణి, ప్రధాన కార్యదర్శి ప్రవళిక, హరీష్, ఉప్పల రామ్, నరేష్, పోలిశెట్టి నరసింహారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, దాస నాగేశ్వరావు, వరగాని శ్రీనివాసరావు, కొండలరావు, మురళి, పెంద్యాల నాని, స్వామి, గోపి, ఉప్పలంచు సతీషు స్వామి, గోపి, గణేష్, బూరుగు శీను, మట్టపల్లి శ్రీమన్నారాయణ, చంద్రం, ఆరేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఆత్మకూరు (ఎస్ )జనంసాక్షి**
గ్రామ ప్రజలు ప్రోత్సహం అందిస్తే ఉపాధ్యాయులు మరింత ఉత్సహంతో పిల్లలకు విద్యానందిస్తూ వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తారని మండల విద్యాధికారి పి. ధారసింగ్, జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి (%ఎశ్రీజూశీ% )కొంపెల్లి నారాయణ రెడ్డి అన్నారు. ఆత్మకూర్ ఎస్ మండలం మిడ్తనపల్లి మాజీ సర్పంచ్ మంగమ్మ, ఉపేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మిడ్తనపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు సామ మంగమ్మ, ఉపేందర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ గురువుల దీవెనలతోనే తమ గ్రామ విద్యార్థుల రూపురేకలు మారతాయాన్నారు. అందుకే గ్రామంలో మొదటిసారిగా పాఠశాల ఉపాధ్యాయులను గ్రామం తరపున సన్మానిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయలు రోజారాణి, చిట్టిబాబు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రవి, సంధ్య, రమేష్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జగన్, గ్రామ ప్రత్యేక అధికారి రవి కుమార్, పంచాయతీ కార్యదర్శి ఖాసీం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగేల్లి ప్రసన్న, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**రామన్నపేట సెప్టెంబర్ 6 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను అత్యంత భక్తిశ్రద్ధలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి మాట్లాడుతూ సమాజంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. సమాజ సంస్కరణ ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉందన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ విద్యుత్ ఎస్ సి &ఎస్ టి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన రీజినల్ కమిటీ ఎన్నిక

**భువనగిరి, సెప్టెంబర్ 6(జనంసాక్షి)**
భునగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యుత్ఎస్ సి %ూ%ఎస్ టి ఉద్యోగుల సంక్షేమ సంఘం యాదాద్రి సర్కిల్ నూతన రీజనల్ కమిటీని దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ అధ్యక్షులు మరియు సెక్రెటరీలా సమక్షంలో ఎన్నికలు జరిగినవి. ఇట్టి ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు దొడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులు యాట స్వరూప, ప్రధాన కార్యదర్శి బోయ మల్లేష్, ప్రెసిడెంట్ గుగులోతు లుంబా నాయక్ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సుదర్శన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎస్. జైపాల్ జిల్లా కోశాధికారి శ్రీ వి. మల్లేష్ మరియు కార్యవర్గ సభ్యులు కే. కృష్ణవేణి డి. సుధీర్ పి. నరసింహ వి. గోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్. సుధీర్ కుమార్ సూపర్ ఇండెంట్ ఇంజనీర్ యాదాద్రి సర్కిల్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో SPDCL కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జే. నరసింహ ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట శ్రీకాంత్ కోశాధికారి డి. శ్రీనివాస్ మహేష్ రఘునాథ్ మరియు డివిజన్ అధ్యక్షులు జానకిరామ్ కార్యదర్శులు పి. శ్రీనివాస్ జి. చిన్నా నాయక్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్. సూర్య నారాయణ కార్యదర్శులు ఎం. బిక్షపతి బి. జంగయ్య సంయుక్త కార్యదర్శి యం. లింగస్వామి సబ్ డివిజన్ లీడర్లు డి. అశోక్ సిహెచ్. భాస్కర్ పి. మహేష్ కే. నరసింహ వెంకన్న మరియు సెక్షన్ లీడర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.



## గ్రహణం కారణంగా దండు మైసమ్మ ఆలయం మూసివేత

### ఆదివారం మధ్యాహ్నం 12నుండి సోమవారం ఉదయం 8 గంటల వరకు ద్వారా బంధము..

**ఆత్మకూరు ఎస్. జనంసాక్షి :** ఆదివారం నాడు వచ్చే సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మండలం లోని నెమ్మికల్ శ్రీ దండు మైసమ్మ అమ్మవారి దేవస్థానం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయము ను ద్వారా బంధనము చేయబడుతుందని ,మరుసటి రోజు సోమవారం ఉదయం 8-00 గంటలకు ఆలయ సంప్రోక్షణ అనంతరం అర్చనలు, దర్శనములు ప్రారంభము జరుగుతుందని ఆలయ కార్యనిర్వహా ణాధికారి జయ రామయ్య ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. భక్తులు గమనించగలరని కోరారు.

## బై.. బై.. గణేషా:

### - రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర - లడ్డు ప్రసాదం విజేత బొల్లు ప్రవీణ్



**చౌటుప్పల్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)** గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారు. నవరాత్రులు పూర్తి చేసుకొని గంగమ్మ ఒడికి వినాయకుడు పయనమయ్యాడు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాం నగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని శోభాయాత్ర శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు ఆటపాటలతో గణనాథుని సాగనంపారు. ఈ సందర్భంగా లడ్డు ప్రసాదాన్ని వేలం వేశారు. బొల్లు ప్రవీణ్ లడ్డూ ప్రసాదాన్ని రూ. 70,001లకు దక్కించుకున్నారు. పండ్లను వేలం వేయగా, బండ సందీప్ రెడ్డి రూ. 15,001లకు దక్కించుకున్నారు. అనంతరం గణనాథున్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.